## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి




## మూడు గ్రామాల్లో వడగళ్లు

- వరి, మొక్కజొన్న పంటలకు భారీ నష్టం
- పంటలను పరిశీలించిన అధికారులు



**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 25, భిక్కనూరు (ప్రజా జ్యోతి)**
పంట చేతికొచ్చే సమయంలో వడగండ్ల వాన రైతులకు చేదు అనుభవాన్ని మిగిల్చింది. మంగళవారం కురిసిన వర్షం వల్ల భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి, కంచర్ల, కాచాపూర్ గ్రామాలలో వరి, మొక్కజొన్న పంటలు ధ్వంసమయ్యాయి. దీంతో రైతుల ఆశలపై ప్రకృతి మరోమారు కన్నెర్ర చేసింది. వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలించారు.


-మిగతా 2లో..


## మార్కెట్ యార్డ్‌లో శాంతిభద్రతలకు ప్రాధాన్యం

### పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య



**నిజామాబాద్ రూరల్: మార్చి, 25 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మార్కెట్ యార్డ్‌ను పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సందర్శించి పసుపు (టర్మరిక్) విక్రయదారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వ్యాపారులకు అందుబాటులో ఉన్న సదుపాయాలపై క్షుణ్ణంగా ఆరా తీశారు.


-మిగతా 2లో..


## సుద్దులం గ్రామంలో ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ఠా మహోత్సవం

**నిజామాబాద్ రూరల్ : మార్చి, 25 (ప్రజా జ్యోతి)**

డిచ్‌పల్లి మండలం సుద్దులం గ్రామంలో శ్రీ విశ్వరూప అభయ వీరాంజనేయ స్వామి, శ్రీ ధ్యాన ఆంజనేయ స్వామి మరియు విజయ గణపతి విగ్రహా ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ జరిగిన ఈ మహోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గత మూడు రోజులుగా

## వేద మంత్రోచ్ఛరణల మధ్య పాల్గొన్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి



# సుద్దులం గ్రామంలో ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం





యజ్ఞయాగాదులు నిర్వహించగా, బుధవారం విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, పూర్ణాహుతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. 18 అడుగుల భారీ వీరాంజనేయ స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. హనుమ్మదీక్ష పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామి ఆశీర్వాదం కూడా ఎమ్మెల్యే తీసుకున్నారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థులు ఐక్యంగా ఆలయ నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠ చేపట్టడం అభినందనీయమన్నారు. ఆలయ ప్రాంగణంలో కల్యాణ మండపం నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పార్టీ నాయకులు రాంచందర్ గౌడ్, డీసీసీ డెలిగేట్ ధర్మగౌడ్, డిచ్‌పల్లి మండల అధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, పార్టీ నాయకులు పొలసాని శ్రీనివాస్, వాసుబాబు, సురేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ హేమలత-లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాల్లో వడగళ్లు



నష్టం అంచనా నివేదికలను రూపొందిస్తున్నారు. 24 మంది రైతులకు సంబంధించిన 43 ఎకరాల్లో మొక్కజొన్న పంట నష్టం జరిగింది. 438 మంది రైతుల 564 ఎకరాల్లో వరి పంట కు పూర్తి స్థాయిలో నష్టం వాటిల్లింది. దీనిపై పూర్తిస్థాయి పర్యవేక్షణ చేసి 607 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని అధికారులు తేల్చారు. ఈ నివేదికను అధికారులు ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు లతా, ప్రియాంక లతోపాటు పెద్ద మల్లారెడ్డి గ్రామ సర్పంచ్ సాయ గౌడ్, మూడు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్‌లో శాంతిభద్రతలకు ప్రాధాన్యం

అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌లో ఎలాంటి గొడవలు, వివాదాలు లేకుండా వ్యాపారం సజావుగా కొనసాగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ శాంతిభద్రతలను కాపాడేందుకు సహకరించాలని కోరారు. తప్పుడు తూకాలు, మధ్యవర్తుల మోసాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యాపారులకు సూచించారు.

మార్కెట్ యార్డ్ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అందరూ సహకరించాలని కోరుతూ, రాకపోకలను సక్రమంగా నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు. భద్రతా పరంగా అన్ని గేట్ల వద్ద 24 గంటల నిఘా ఉండేలా సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయాలని, అనుమతి లేని వ్యక్తులను లోపలికి అనుమతించకూడదని తెలిపారు.


అదనంగా, భద్రతను మరింత బలోపేతం చేయడానికి సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని సూచించారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# బస్టాండ్ ఆవరణలో చలి వేంద్రం ఏర్పాటు

**నాగిరెడ్డిపేట్,మార్చి25(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో క్రీ.శే నిజామొద్దీన్ జ్ఞాపకార్థం మేరకు కుమారడు బాషుమియా ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేశారు.ఈ చలి వేంద్రంకు ముఖ్య అతిథిగా గ్రామా సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ పాల్గొని ప్రారంభించారు.వేసవి కాలంలో ప్రయాణికులకు,గ్రామస్థుల సోక్యర్యార్థం మేరకు ఈ చలి వేంద్రం ఉపయోగపడుతుందని,ఈ చలి వేంద్రం వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చేవిధంగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామా నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మెడిసినల్ కెమిస్ట్రీలో నూతన ఆవిష్కరణలపై జాతీయ సదస్సు ప్రారంభం




**నిజామాబాద్ రూరల్ మార్చి, 25 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఇన్నోవేషన్స్ ఇన్ మెడిసినల్ కెమిస్ట్రీ" అనే రెండు రోజుల జాతీయ సదస్సును ఉపకులపతి ఆచార్య టి యాదగిరిరావు బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔషధాల తయారీ సమాజ క్షేమమే పరమావధిగా కొనసాగాలని అన్నారు. ఔషధ తయారీలో రసాయన శాస్త్ర ప్రాముఖ్యత ఎంతో గొప్పదని వివరించారు. భారత ఔషధ రంగం ప్రపంచవ్యాప్తంగా గణనీయమైన పురోగతిని సాధించి, అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబడే స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు. యువ శాస్త్రవేత్తలు నిబద్ధతతో తమ లక్ష్యాలను సాధించి, దేశం ఇప్పటికే సాధించిన ప్రగతిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

ముఖ్య వక్తగా పాల్గొన్న అరబిందో ఫార్మసీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సురేష్ మాట్లాడుతూ జనరిక్ మెడిసిన్, బ్రాండెడ్ మెడిసిన్‌కు తీసిపోదని స్పష్టం చేశారు. జనరిక్ ఔషధాలే సామాన్య ప్రజలకు సరసమైన ధరలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. యువ శాస్త్రవేత్తలు జనరిక్ మెడిసిన్ పై లోతైన పరిశోధనలు చేసి వాటిని పేద ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ లింగయ్య నాగారపు, డాక్టర్ శంకరయ్య, కన్వీనర్ డాక్టర్ సాయిలు, కో-కన్వీనర్ డాక్టర్ డి. నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ డాక్టర్ ఏ. నాగరాజు, డాక్టర్ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అధ్యాపకులు డాక్టర్ గంగా కిషన్, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ డేనియల్, డాక్టర్ సురేష్, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ సునీత, డాక్టర్ శర్మ, డాక్టర్ శ్రీకాంత్ మరియు వివిధ విభాగాల ఆచార్యులు, విద్యార్థులు భారీగా హాజరయ్యారు.

సదస్సు తొలి రోజు నుంచే శాస్త్రీయ చర్చలు, పరిశోధన ప్రదర్శనలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి.



# జర్నలిస్టుల నిరసనల భయం..? రాష్ట్ర కార్యదర్శి అరెస్ట్ కలకలం

- తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కాట్యాడ బాపురావు అరెస్ట్
- జర్నలిస్టులకు బడ్జెట్ కేటాయింపులపై ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- నిరసనల్ని అణచివేయడమే లక్ష్యమంటూ సంఘాల ఆరోపణలు
- అరెస్ట్‌పై రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఆగ్రహం వెల్లువ

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 25. (ప్రజాజ్యోతి)**

తెలంగాణలో జర్నలిస్టుల సమస్యలు మరోసారి రాజకీయ, పరిపాలనా చర్చలకు దారి తీసాయి. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కాట్యాడ బాపురావును సదాశివ నగర్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. జర్నలిస్టులకు బడ్జెట్ కేటాయింపులు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, ఐ , పి ఆర్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ అరెస్ట్ జరిగినట్లు తెలుస్తోంది.జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని బాపురావు విమర్శించారు. ఈ క్రమంలోనే నిరసన కార్యక్రమాలను ప్రకటించగా, వాటిని అడ్డుకునేందుకు పోలీసులు ముందస్తు చర్యలకు దిగినట్లు సంఘాలు ఆరోపిస్తున్నాయి.ఇది ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని జర్నలిస్టు సంఘాలు



మండిపడుతున్నాయి. నిరసనలు అణచివేయడం ద్వారా ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, ఈ అరెస్ట్‌పై రాష్ట్రంలోని పలు జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, చేస్తున్నాయి. ఈ పరిణామాలతో తెలంగాణలో జర్నలిస్టుల ఉద్యమం మరింత ఉధృతం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# శివపార్వతి కల్యాణ మహోత్సవం... వజ్జపల్లిలో భక్తి పారవశ్యం

- వజ్జపల్లి గ్రామంలో శివపార్వతి కల్యాణం ఘనంగా నిర్వహణ
- డీజే, డప్పులు, వాయిద్యాల నడుమ మూర్తుల ఊరేగింపు
- గ్రామమంతా పండుగ వాతావరణం... భక్తుల సందడి
- ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల పాల్గొనడం, శైవ సంప్రదాయాలకు అద్దం పట్టిన మహోత్సవం

**సదాశివనగర్, మార్చి 25 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం వజ్జపల్లి గ్రామంలో శివపార్వతి కల్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివపార్వతి మూర్తులను డీజే, డప్పులు, సాంప్రదాయ వాయిద్యాల మధ్య గ్రామ వీధులలో ఘనంగా ఊరేగించారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని హరహర మహాదేవ అంటూ నినాదాలతో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాయ్యాల నరసింహులు,



కాంగ్రెస్ నాయకులు కమలాకర్ రావు, మాజీ సర్పంచ్ నర్సయ్యతో పాటు వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు. శైవ సంప్రదాయాల పట్ల గ్రామ ప్రజల అంకితభావానికి ఈ వేడుక ప్రతిబింబంగా నిలిచింది.

# అతి వేగంతో గాల్లో ప్రాణాలు

-- రోడ్డు నిబంధనలను ఉల్లంఘించడంతో ప్రమాదాలు
-- పెద్ద వాహనాల అతివేగంతో ద్విచక్ర వాహనదారుల ప్రాణాలు గాల్లో
-- మద్యం మత్తులో వాహనదారులు
-- కఠిన ట్రాఫిక్ నిబంధనలు అమలులో ఉన్న పట్టించుకోని వాహనదారులు
-- డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన మారని వాహన మారనదారులు
-- జైలు పాలవుతున్న మారని వైనం

**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 25, భిక్కనూరు (ప్రజా జ్యోతి)**

ట్రాఫిక్ నిబంధనలు ఎంత పటిష్టంగా అమలు చేస్తున్నప్పటికీ,రోడ్డు ప్రమాదాలతో మరణాలు రోజు రోజుకి పెరుగుతున్నాయి.బిక్కనూరు పట్టణంలోని 44వ జాతీయ రహదారిపై జంగంపల్లి నుండి మొదలుకొని రామాయంపేట వరకు ప్రతిరోజు ఏదో ఒకచోట యాక్సిడెంట్లు సంభవిస్తున్నాయి. ఇందులో కొంతమంది మద్యం సేవించి ఉండగా, మరి కొంతమంది పెద్ద వాహనాలను ఓవర్ టెక్ చేయాలనే తాపత్రయంతో ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. జిల్లాలో రోడ్డు భద్రతా నియమాలు పటిష్టంగా



అమలవుతున్నప్పటికీ, వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ప్రమాదాల సంఖ్య పెరుగుతుంది. దీనితో వారి ఒక్కరికే ప్రాణహాని కాదు కుటుంబాలు రోడ్డుపైకి వస్తున్నాయి అన్న విషయాన్ని మరిచి వాహనాలు నడుపుతున్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే వాహనదారులు, ప్రజలు ఎవరికి వారు తగు జాగ్రత్తలు తీసుకొని రోడ్డు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను వారి కట్టవచ్చుని ట్రాఫిక్ అధికారులు సూచిస్తున్నారు.



## శివాయిపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**రాజంపేట, మార్చి 25 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామంలో బుధవారం సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ సంధ్య బాలరాజ్ తెలిపారు. కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి చొరవతో గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.10 లక్షలు మంజూరు కాగా, ఆ నిధులతో ఈ పనులు చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామంలోని బీసీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, విలేజ్ సెక్రటరీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

5

## సీతారామ రాజరాజేశ్వర బ్రహ్మోత్సవాలు




**రామారెడ్డి మార్చ్ 25 (ప్రజాజ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని పవిత్రమైన ఉభయ ఆలయాల బ్రహ్మోత్సవాలు ఉగాది నుండి సుమారు 15 రోజులపాటు అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర రాజరాజేశ్వర ఆలయ లో బ్రహ్మోత్సవాలు కనులవిందుగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ యొక్క కార్యక్రమాలు భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి వారికి జరిగే విధంగా ఈ యొక్క ఉభయ ఆలయాలలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కుశలోల్ల రమేష్, అదేవిధంగా అభివృద్ధి కమిటీ, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ యొక్క బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి.

## రేషన్ షాప్‌లను తనిఖీ చేసిన ఆర్ఐ విజయకుమార్



**బాన్సువాడ ఆర్‌సి, మార్చి 25 (ప్రజా జ్యోతి)**

బీర్కూర్ మండల కేంద్రంలో ఉన్న చౌక ధరల దుకాణాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ విజయకుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నాలుగు రేషన్ షాప్‌ల పనితీరును పరిశీలించి, తూకం సరిగ్గా ఇస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు.అలాగే ఆన్లైన్ విధానంలో బియ్యం పంపిణీ ఎలా జరుగుతోంది, ప్రతిరోజు ఎవరెవరికి బియ్యం అందిస్తున్నారనే విషయంపై వివరాలు సేకరించారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సరఫరా చేయాలని షాప్ నిర్వాహకులకు సూచించారు.ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ దుకాణాలు నిరంతరం తెరిచి ఉంచి, అందరికీ సమయానికి బియ్యం అందేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని ఆయన సూచించారు.

## ఉచిత పశువైద్య శిబిరం

-8 వ దశ ప్రారంభించిన సర్పంచ్
-శిబిరంలో 255 పశువులకు టీకాలు
-టీకాల ద్వారా పాల అభివృద్ధి,పశువుల ఎదుగుదల--డాక్టర్ సూచన

సదాశివనగర్, మార్చి 25 (ప్రజాజ్యోతి)

సదాశివనగర్ మండల కేంద్రంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంప్రసాద్. మాట్లాడుతూ ఫుడ్ అండ్ మౌత్ డిసీస్ పశువుల్లో వేగంగా వ్యాపించె వైరల్ వ్యాధి అని దీనివలన పాలు తగ్గడం పెరుగుదల తగ్గడం వంటి సమస్యలు రావడం వల్ల రైతుకు భారీ ఆర్థిక నష్టం కలుగుతుంది అని అన్నారు. వ్యాధి నిర్మూలనకు టీకాలు వేయించడం తప్పనిసరి అని పాడి రైతులకు తెలియజేశారు 8 వ దశలో భాగంగా శిబిరంలో 255 పశువులకు ఎం.ఎఫ్.డి టీకాలు ఇవ్వడం జరిగింది టీకాలు వేసిన పశువుల నమోదు చేయబడింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఎల్ ఎస్ ఏ అహల్య. ఓ ఎస్ సాయి. ఇస్మాయిల్. గోపాల్ మిత్రులు కాశిరెడ్డి. మురళి. రాజేశ్వర్. తదితరులు పాల్గొన్నారు.



## వాట్సాప్ స్టేటస్‌తో సహాయం సేకరించి బాధితుడికి అందజేసిన డా. సీతాలే రమేష్

**బాన్సువాడ ఆర్‌సి, మార్చ్ 25 (ప్రజాజ్యోతి)**

మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా బీర్కూర్‌కు చెందిన డా. సీతాలే రమేష్ మరోసారి నిలిచారు. వాట్సాప్ స్టేటస్‌ను ఉపయోగించి సహాయం సేకరించి ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం అందజేశారు.

పొతంగల్ మండలం హాంగర్గ గ్రామానికి చెందిన దప్పు గంగాధర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతనికి భార్య, చిన్న కూతురు ఉండగా, కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది.

ఈ విషయాన్ని గ్రామ యువకులు ఈశ్వర్, సర్పంచ్ భాస్కర్, విశ్వనాథ్‌లు డా. సీతాలే రమేష్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. వాట్సాప్ స్టేటస్ ద్వారా స్నేహితులు, పరిచయస్తులకు విషయం తెలియజేయడంతో కేవలం కొద్ది రోజుల్లోనే రూ. 25,500 సేకరించారు.

సేకరించిన మొత్తాన్ని బుధవారం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితుడు గంగాధర్‌కు స్వయంగా అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ఈ సహాయం ఎంతో ఊరటనిచ్చింది.

ఆర్‌ఎంపీ డాక్టర్‌గా బీర్కూర్‌లో సేవలందిస్తున్న డా. సీతాలే రమేష్, ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిసిన వెంటనే స్పందిస్తూ సహాయం చేయడంలో



ముందుంటారు. "సేవే మా ప్రతిఫలం, దానికి ప్రతిఫలం భగవంతుడే ఇస్తాడు" అని ఆయన చెప్పిన మాటలు ఆయన సేవా భావాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

డా. రమేష్ చేస్తున్న సేవలను స్థానిక ప్రజలు, గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, జంగం శివకుమార్, దుర్కి గోపాల్, డుక్రీ భజరంగ్, ఈశ్వర్, సందీప్, నేరడి రవి తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల వివక్ష కు వ్యతిరేకంగా...?

**-కదంతొక్కిన కలం కార్మికులు**
**-- ఐఅండ్ పీఆర్ కమీషనరేట్ ముట్టడి**
**-జర్నలిస్టుల ర్యాలీ, ధర్నాతో దద్దరిల్లిన సమాచార భవన్**
**-విజయవంతంగా ఛలో హైదరాబాద్**
**-వివక్ష విడనాడకపోతే రాష్ట్రవ్యాపిత ఆందోళన**
**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 25 (ప్రజా జ్యోతి)**

జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా అనేక మంది జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ(ఐఅఃడ్ పీఆర్) కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్) ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"కార్యక్రమం పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జర్నలిస్టులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం జర్నలిస్టులు ప్రధాన ప్రవేశ ద్వారం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు చేసిన నినాదాలతో సమాచార భవన్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతుందని, జర్నలిస్టుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా, నిధులు కేటాయించకుండా దారుణమైన అన్యాయం చేసిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతంఇవ్వలేకపోయిందని ఆయన



దుయ్యబట్టారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించలేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేశారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ, నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జర్నలిస్టుల చైతన్య యాత్రతో ప్రజల్లోకి వెళతామని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడు జర్నలిస్టులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులుఉండవని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్లు బండి విజయకుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపూరావు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు జగదీశ్వర్,కృష్ణమాచారి, ఎర్రమిల్లి రామారావు, రాష్ట్ర నాయకులు కే. పాండురంగారావు, పొట్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ రఫీ, పద్మనాభరావు, ఉమామహేశ్వరరావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి, కో- కన్వీనర్లు ఆర్.శ్రీనివాస్ గౌడ్, సంతోష్, బ్రహ్మం,మహిళా నాయకులు సాజిదా, మంజులారెడ్డి, శివపార్వతి, సుస్మిత, తీగవరపు శాంతి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లా నుండి అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, జిల్లా కార్యదర్శి కరుణాకర్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎస్.కృష్ణ చారి, సభ్యులు కాషా గౌడ్, భాస్కర్ చారి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ కిషోర్ బాబు కు అందజేశారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**నాగిరెడ్డిపేట్,మార్చి25(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రాంప్రతాప్ థియటర్ లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని పుట్టినరోజులను ఇలాగే జరుపుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రతాప్ రెడ్డి,నాగిరెడ్డిపేట జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,గోపాల్ పెట్ గ్రామా సర్పంచ్ వంశీ కృష్ణ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి,సాయిబాబా,బాబురావు,ఫరీద్,హన్మంత్ రెడ్డి,మంగలి యాదగిరి,గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం పై అవగాహన



**రామారెడ్డి మార్చ్ 25 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలం లో ఇందిరమ్మ ఇల్లు మంజూరై నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారులకు అవగాహన లో భాగంగా ఇంటి నిర్మాణం ప్రారంభించుటకు మండల కేంద్రంలో నిర్మాణం చేసిన మోడల్ హౌస్ గురించి ఐదు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం పూర్తి చేయుటకు గురించి లబ్ధిదారులకు సలహాలు సూచనల పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచులు, సుభాష్ డిప్యూటీ ఇంజనీర్ హౌసింగ్, కే నాగేశ్వర్ ఎంపీడీవో , కుమారి శ్రీజ అసిస్టెంట్ ఇంజనీర్ హౌసింగ్, పంచాయతీ కార్యదర్శి లు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

రామారెడ్డి మార్చ్ 25 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం డిప్యూటీఎంహెచ్వో రామ్ రెడ్డి ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఇందులో భాగంగా స్టోర్ రూమ్, లేబర్ రూమ్, లేబ్ రూమ్, రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మంచి వైద్యం అందించాలని వేసవి ఎండలు సమీపిస్తున్న సందర్భంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారి డాక్టర్ సురేష్ కు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో రామ్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ సురేష్, ఫార్మసిస్ట్ రాజు, స్టాఫ్ నర్స్ రజిత, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్, ఆయుష్ సిబ్బంది శ్రీధర్, శ్రీహరి, ఆసుపత్రి వైద్య సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయితీ నిర్మాణంలో ఇరు తండాల మధ్య ఘర్షణ







**నాగిరెడ్డిపేట్,మార్చి25(ప్రజాజ్యోతి):** గ్రామా పంచాయితీ నూతన భవన నిర్మాణం కొరకు మండల పరిధిలోని బేజ్జం చెరువు తండా గ్రామంలో ఇరు తండాల మధ్య ఘర్షణలు తలెత్తిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.బేజ్గం చెరువు తండా గ్రామపంచాయితీలో ఎర్రకుంట తండా,బేజ్గం చెరువు తండా గ్రామాలున్నాయి.ఈ గ్రామానికి నూతన పంచాయితీకి భవనం మంజూరు కాగా,ఈ నిర్మాణం కోసం గత రెండు సంవత్సరాలుగా రెండు తండా మధ్యల వివాదం కొనసాగుతుంది.పంచాయతీ భవనాన్ని బేజ్గం చెరువు తండాలో నిర్మాణం చేపట్టాలని బేజ్గం చెరువు తండా గామస్తులు,ఎర్రకుంట తండాలో నిర్మించాలని ఎర్రకుంట గామస్తులు పట్టుబడుతున్నారు.కాగా నూతన గ్రామా పంచాయితీ భవన నిర్మాణం కొరకు అధికారులు గతంలో కేటాయించిన స్థలంలో బుధవారం ముగ్గు పోసారు.దింతో రెండు గ్రామాల నడుమ కొంత ఘర్షణ చోటుచేసుకుంది.కాగా గ్రామపంచాయతీ పాలకవర్గంతో సంబంధం లేకుండా ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామా పంచాయితీ భవన నిర్మాణం కు ముగ్గు పోయడం సమంజసం కాదని,అధికారుల చర్యతో రెండు తాండల మధ్య వివాదం చేసుకుందని గ్రామా సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ ఘర్షణలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి.దింతో పోలీసులు కల్పించుకొని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఇరు వర్గాల ప్రజలకు నచ్చజెప్పి చెదరగొట్టారు.గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ పికెట్ ను ఏర్పాటు చేశామని ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.అనంతరం గ్రామా సర్పంచ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఎర్రకుంట గ్రామస్థులు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో,జాతీయ రహదారిపై రాస్తారోఖో నిర్వహించారు.ఉన్నతాధికారులు చొరవ తీసుకోని సమస్యను పరిస్కారం చూపాలని గ్రామస్థులు కోరారు.ఈ ఘటనలో ఎర్రకుంట గ్రామంలోని 46 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.



### అధికారుల అత్యుత్సాహం వల్ల ఘర్షణ జరిగింది

**- సర్పంచ్ మాలావత్ భాస్కర్**

అధికారుల అత్యుత్సాహం వల్ల ఇరు తండాల మధ్య ఘర్షణ నెలకొందని,గ్రామానికి అధికారులు వస్తే తనకు ఎలాంటి సమాచారం అందించలేదని,తనకు సంబంధం లేకుండానే భవన నిర్మాణానికి ముగ్గు పోయడం వల్ల ఇరు తండాల మధ్య ఘర్షణ జరిగిందన్నారు.నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కొరకు మంగళవారం గ్రామపంచాయితీలో అత్యవసర గ్రామాసభ నిర్వహించి పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి అందరికీ ఆమోదయోగ్యమైన స్థలం ఎంపిక చేసి తీర్మానం చేశామని,అలాగే భవన నిర్మాణం కొరకు 0-04 గుంటల భూమిని కూడా గ్రామానికి చెందిన వసూరం దాతగా ఇచ్చారని ఇట్టి విషయాన్ని మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీవో ప్రభాకర్ చారికి వినతి పత్రం కూడా అందజేశామని గ్రామ సర్పంచ్ తెలిపారు. తాను అధికార పార్టీకి చెందిన వ్యక్తిని కాకపోవడంతో అధికారులు స్పందించడం లేదని,ఎంపీడీఓ,ఎంపీవో,ఏఈ,డిఈ లు తన యొక్క మొబైల్ ఫోన్ కూడా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నతాధికారులు చొరవ చూపి గ్రామా పంచాయితీ భవన నిర్మాణం గ్రామా సభ తీర్మానం మేరకే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

### ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయితీ నిర్మాణానికి ముగ్గు పోశాం

**-ఇంచార్జి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్**

జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం గ్రామంలో పంచాయితీ నిర్మాణానికి ముగ్గు పోశాం.ప్రభుత్వం 2023-24 సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామా పంచాయితీ నిర్మాణం మంజూరు కాగా గత సంవత్సరం క్రితమే మార్క్అవుట్ చేసామని,ఈ ఆర్థిక సంవత్సరంలో పనులు ప్రారంభించాలని లేకుంటే నిధులు నిలిచిపోతాయని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముగ్గు పోశామని తెలిపారు.

# చిన్న మల్లారెడ్డి అంగన్వాడీ కేంద్రం తనిఖీ

## - సమయపాలన, పోషకాహారం పై ఎంపీఓ త్రివేద్ కఠిన ఆదేశాలు

**కామారెడ్డి, మార్చి 25 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీఓ త్రివేద్ ఆకస్మికంగా తనిఖీ చేసి, కేంద్ర నిర్వహణపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భీమయ్యల లక్ష్మి సమక్షంలో జరిగిన ఈ తనిఖీలో అంగన్వాడీ కేంద్రంలో అమలవుతున్న పథకాలు, పిల్లల హాజరు, పోషకాహార సరఫరా, పరిశుభ్రత వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మొదటగా కేంద్రంలో పిల్లల హాజరు వివరాలను పరిశీలించిన ఎంపీఓ, నమోదైన పిల్లల సంఖ్యకు సరిపడా హాజరు లేకపోవడంపై ఆరా తీశారు. పిల్లలను సమయానికి కేంద్రానికి తీసుకురావడంలో తల్లిదండ్రులతో సమన్వయం పెంచాలని సూచించారు. అనంతరం పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించి, మెనూ చార్ట్ ప్రకారం నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా అన్న విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

పిల్లల ఆరోగ్యం, పోషకాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని ఎంపీఓ త్రివేద్ హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, నిర్దిష్ట సమయానికి కేంద్రం ప్రారంభించి, ముగించాలని స్పష్టం చేశారు. చిన్నారుల అభివృద్ధి దృష్ట్యా పౌష్టికాహారం సమయానికి అందించడంతో పాటు, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.అలాగే కేంద్ర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పిల్లలకు సురక్షిత వాతావరణం కల్పించడం, తాగునీరు శుభ్రంగా ఉండేలా చూడడం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని తెలిపారు. పిల్లలు కేంద్రానికి వచ్చి వెళ్లే సమయంలో వారి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు.గ్రామ సర్పంచ్ భీమయ్యల లక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం గ్రామంలో చిన్నారుల అభివృద్ధికి కీలకమని, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. గ్రామ ప్రజల సహకారంతో కేంద్రాన్ని మరింత మెరుగ్గా నడిపేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఎంపీఓ సూచనల మేరకు కేంద్రంలో మరిన్ని మెరుగుదలలు తీసుకురావాలని అధికారులు నిర్ణయించారు.



### ఉభయ ఆలయాల బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**రామారెడ్డి మార్చ్ 25 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని అతి పవిత్రమైన పుణ్యక్షేత్రం కొలిచిన వారికి కొంగు బంగారం. శ్రీ సీతారామచంద్రస్వామి పార్వతీ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కు ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఉభయ ఆలయాలలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల విందుగా జరుగుతున్నాయి. అదేవిధంగా ఆలయంలోని అభివృద్ధి పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ఈ యొక్క బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలికిన గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్ బండి ప్రవీణ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు రంగు రవీందర్ గౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కుశనోల్ల రమేష్ , మాజీ సర్పంచ్ సంజీవ్, ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్, టౌన్ అధ్యక్షుడు నామాల రవి, ఉపాధ్యక్షుడు కామారెడ్డి రవి గౌడ్,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల ప్రవేశ పరీక్షల్లో ఇస్రోజీవాడి విద్యార్థుల విజయగాథ

## ఉపాధ్యాయురాలు రంజిత కృషికి ప్రశంసలు

**కామారెడ్డి రూరల్ మార్చి 25 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు గురుకుల హాస్టల్ ప్రవేశ పరీక్షలకు హాజరై విశిష్ట ఫలితాలు సాధించడం గ్రామంలో ఆనంద వాతావరణాన్ని నెలకొల్పింది. పాఠ్యపుస్తకాల కొరత ఉన్నప్పటికీ, ఉపాధ్యాయురాలు రంజిత గారు ముందుకు వచ్చి విద్యార్థులను ప్రత్యేకంగా సిద్ధం చేయించడం ద్వారా వారి విజయంలో కీలక పాత్ర పోషించారు.పుస్తకాలు లేని పరిస్థితుల్లో కూడా విద్యార్థులు వెనుకబడకుండా ఉండేందుకు ఆమె ప్రత్యేక తరగతులు నిర్వహించి, ముఖ్యమైన అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా బోధించారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి, వ్యక్తిగత శ్రద్ధతో వారికి మార్గదర్శకత్వం అందించారు. దీంతో విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగి, పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనే నమ్మకం కలిగింది.నిన్న నిర్వహించిన గురుకుల హాస్టల్ ప్రవేశ పరీక్షల్లో ఐదుగురు విద్యార్థులు పరీక్షలు రాయగా, ఐదుగురికీ విజయవంతంగా ఫలితాలు రావడం విశేషంగా నిలిచింది. ఈ ఫలితాలు మండల స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలో కూడా మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. ఇది ఉపాధ్యాయురాలి కృషి, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారం కలిసొచ్చిన ఫలితమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు రంజిత గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. "పుస్తకాలు లేకున్నా మా



పిల్లలను ఎంతో కష్టపడి సిద్ధం చేసి, మంచి ఫలితాలు సాధించేందుకు సహకరించడం గొప్ప విషయం" అని వారు అభిప్రాయపడ్డారు.

ఇస్రోజీవాడి ప్రభుత్వ పాఠశాల ఇప్పటికే మండల, జిల్లా స్థాయిలో ముందంజలో నిలుస్తుండగా, ఈ విజయంతో మరింత ప్రతిష్ట పెరిగింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫలితాలు సాధించి, మరింత మంది విద్యార్థులు ఉన్నత విద్యను అందుకోవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి కలిసి వస్తే ఎలాంటి పరిస్థితుల్లోనైనా విజయాన్ని సాధించవచ్చని ఇస్రోజీవాడి విద్యార్థుల ఈ విజయం మరోసారి నిరూపించింది.

# కామారెడ్డి తహసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన క్యాసంపల్లి తండా సర్పంచ్

## - గ్రామ సమస్యలపై వినతి

**కామారెడ్డి, మార్చి 25 (ప్రజా జ్యోతి):**

కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండాకు చెందిన సర్పంచ్ భూక్య శ్రీనివాస్ కామారెడ్డి తహసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాసంపల్లి తండా పరిధిలోని ప్రజలు ముఖ్యంగా భూ సంబంధిత సమస్యలు, పట్టాదార్ పాస్‌బుక్స్, ఆదాయ ధృవపత్రాలు, నివాస ధృవపత్రాల జారీ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా తండాలో మౌలిక వసతుల అభివృద్ధిపై కూడా ఆయన ప్రస్తావించారు. రహదారులు సరిగా లేకపోవడం, తాగునీటి కొరత, విద్యుత్ సమస్యలు, డ్రైనేజీ లోపాలు వంటి అంశాలను వివరించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి వీటికి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చూడాలని, ముఖ్యంగా పింఛన్లు, రేషన్, గృహ నిర్మాణ పథకాలు, ఉపాధి హామీ పనులు సక్రమంగా అమలవ్వాలని కోరారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సేవలు గ్రామస్థాయిలోనే అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.తహసిల్దార్ ఈ అంశాలపై స్పందిస్తూ గ్రామ ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి



సారిస్తామని, ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా అందేలా చర్యలు చేపడతామని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామ అభివృద్ధి కోసం తమవంతు కృషి కొనసాగిస్తామని, అధికారులు సహకరిస్తే తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ ప్రతినిధులు, కొంతమంది గ్రామస్తులు పాల్గొన్నారు. సర్పంచ్ తహసిల్దార్‌ను కలవడం ద్వారా క్యాసంపల్లి తండా సమస్యల పరిష్కారానికి సానుకూల వాతావరణం ఏర్పడిందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పంచాయితీ స్థలం కొరకు రెండు గ్రామాల మధ్య ఘర్షణ

## -లాఠీ ఛార్జి చేసి పరిస్థిని అదుపులోకి తెచ్చిన పోలీసులు...

**నాగిరెడ్డిపేట్,మార్చి25(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని అక్కంపల్లి గ్రామంలో గ్రామా పంచాయితీ స్థలం కొరకు బుధవారం రెండు గ్రామాల మధ్య ఘర్షణ నెలకొంది.అక్కంపల్లి గ్రామా శివారులోని 95/1 సర్వే నెంబర్ లో నూతన గ్రామా పంచాయితీ భవన నిర్మాణం కొరకు బుధవారం అక్కంపల్లి గ్రామస్థులు పనులు ప్రారంభించడానికి ప్రయత్నిస్తే విషయం తెలుసుకున్న కిచ్చన్నపేట్ గ్రామస్థులు తమ అధీనంలో ఉన్న భూమిలో పంచాయితీ భవన నిర్మాణం చేపట్టవద్దని అడ్డుపడడంతో ఇరు గ్రామాల ప్రజలు మధ్య ఘర్షణ నెలకొంది.దింతో సంఘటన స్థలానికి నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గౌడ్,లింగంపేట్ ఎస్సై దీపక్ కుమార్,ఎల్లారెడ్డి ఎస్సై సుబ్రమణ్యం



చారిలు సిబ్బందితో చేరుకొని ఇరు వర్గాలను అదుపు తెచ్చే ప్రయత్నం చేసిన పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో పోలీసులు లాఠీ ఛార్జి చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.దింతో గ్రామంలో ఎటువంటి అల్లర్లు జరగకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ పికెట్ ను ఏర్పాటు చేశామని ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఈ ఘర్షణలో అక్కంపల్లి గ్రామానికి చెందిన 22 మందిపై,కిచ్చన్న పెట్ గ్రామానికి చెందిన 12 మందిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.

# తాళం వేసిన ఇంట్లో దొంగతనం

**రామారెడ్డి మార్చ్ 25 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఉప్పల్వాయి గ్రామానికి చెందిన లెంకల అంజవ్వ ఇంటికి తాళం వేసి బంధువుల వద్దకు వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలో చొరబడి లక్ష 30 వేల నగదు, రెండు మాసాల నర బంగారు ఆభరణాలను దొంగిలించడం జరిగిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేశారని తెలిపారు

# క్యాసంపల్లి కబ్రిస్తాన్ వివాదం

## -కలెక్టర్, ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి
## - పూర్తి స్థాయి విచారణకు డిమాండ్



**కామారెడ్డి, మార్చి 25 (ప్రజా జ్యోతి):**

కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామ శివారులో ఉన్న కబ్రిస్తాన్ భూమికి సంబంధించిన అంశం వివాదాస్పదంగా మారింది. ఈ విషయంలో ఇద్దరు వ్యక్తులచే గ్రామ ప్రజలకు తెలియకుండా సంతకాలు తీసుకున్నారనే సమాచారం బయటకు రావడంతో గ్రామంలో ఆందోళన వాతావరణం నెలకొంది.ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామ ప్రజలు అప్రమత్తమై అందుబాటులో ఉన్న వారంతా కలిసి సమావేశమయ్యారు. కబ్రిస్తాన్ వంటి సున్నితమైన అంశంలో గ్రామస్తుల అభిప్రాయం తీసుకోకుండా సంతకాలు తీసుకోవడం సరైంది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సమగ్ర అభిప్రాయం లేకుండా తీసుకున్న నిర్ణయాలు అమాన్యమని వారు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు సమూహంగా కలిసి జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ఎమ్మెల్యే వినతిపత్రం సమర్పించారు. కబ్రిస్తాన్ భూమికి సంబంధించిన వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి, అసలు నిజాలు బయటపెట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, గ్రామ ప్రజల అనుమతి లేకుండా తీసుకున్న సంతకాలను వెంటనే రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ ఆడప శ్యామ్, వివిధ రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలని, గ్రామంలో శాంతి భద్రతలు కాపాడాలని వారు అధికారులను విజ్ఞప్తి చేశారు.గ్రామ ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, తక్షణమే సరైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఇచ్చిన మాట మేరకు బోరు తవ్వకం

**మాచారెడ్డి మార్చి 25.(ప్రజా జ్యోతి)**

మాచారెడ్డి మండల కేంద్రం గజ్యనాయక్ తండ 6వ వార్డులో ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన మాట మేరకు నీటి సమస్య పరిష్కారానికి సర్పంచ్ రావుల వినోద బుధవారం బోరు తవ్వకం పనులు చేపట్టారు. సర్పంచ్ మాట్లాడుతూ 6వ వార్డులో ఇచ్చిన మాట మేరకు నీటి సమస్య లేకుండా బోరు తవ్వకం పనులు చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లకావత్ బిక్షపతి, సెక్రటరీ స్వామి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రాఘవపూర్ గ్రామసభ

**-చారిత్రాత్మకం -గ్రామ అభివృద్ధి, సంక్షేమంపై విస్తృత చర్చలు**

**-10 లక్షల నిధుల మంజూరు, సమగ్ర అభివృద్ధి దిశగా కీలక తీర్మానాలు**



**కామారెడ్డి, మార్చి 25 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభ విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రామ సర్పంచ్ ఎడ్ల వినిలా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం గ్రామ ప్రజల భారీ స్పందనతో ఉత్సాహభరితంగా జరిగింది. గ్రామ అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతులు, ఆరోగ్యం, విద్య, తాగునీరు, పారిశుధ్యం వంటి అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిపి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గ్రామ భవిష్యత్ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచేలా ఈ గ్రామసభ సాగింది. ఈ గ్రామసభకు గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ ఆయాలు, అంగన్వాడీ సూపర్వైజర్, పోలీస్ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, ఆశ వర్కర్లు, తపాలా శాఖ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, గ్రామపెద్దలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. గ్రామ అభివృద్ధి దిశగా ముఖ్య ఘట్టంగా కామారెడ్డి శాసనసభ్యులు కాట్పల్లి వెంకటరమణ రెడ్డి గారు గ్రామానికి 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసిన విషయాన్ని గ్రామసభలో తెలియజేశారు. ఈ నిధులతో గ్రామంలోని అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, మౌలిక వసతుల మెరుగుదల పనులను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.
గ్రామ దేవతల ఆలయాలకు సరైన రహదారులు లేకపోవడం వల్ల భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై గ్రామసభలో విశ్లేషణాత్మకంగా చర్చించారు. ఆలయాలకు వెళ్లే మార్గాలను అభివృద్ధి చేయడం అత్యవసరమని భావించి వెంటనే రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలను రూపొందించారు. గ్రామంలోని బోర్లు, వాటర్ ట్యాంకులు, పైపులైన్లను సమీక్షించి అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని సూచించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని నిర్ణయించారు. ప్రతి కుటుంబానికి నిరంతర తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఆరోగ్య పరిరక్షణ అంశంలో ఆశ వర్కర్ల సేవలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఆశ వర్కర్లు ప్రతి వారం నాలుగు రోజులు గ్రామపంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉండి గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై కూడా గ్రామసభలో సమీక్ష జరిగింది. చిన్నారులకు సమయానికి పౌష్టికాహారం అందించడం, మెనూ చార్ట్‌ను కచ్చితంగా పాటించడం, కేంద్రాల పరిశుభ్రతను కాపాడడం, పిల్లల హాజరు పెంపు వంటి అంశాలపై సిబ్బందికి మార్గదర్శకాలు ఇచ్చారు. తల్లిదండ్రులతో సమన్వయం పెంచి పిల్లలను కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యా రంగంలో పాఠశాలల పనితీరుపై చర్చిస్తూ విద్యార్థుల హాజరు పెంపు, నాణ్యమైన బోధన, పాఠశాల మౌలిక సదుపాయాల మెరుగుదలపై ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. ప్రతి విద్యార్థి విద్యను సక్రమంగా పొందేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణపై పోలీస్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ సరఫరా, సమస్యల పరిష్కారం, మరమ్మతులపై వివరాలు తెలియజేశారు. తపాలా శాఖ సిబ్బంది ప్రభుత్వ పథకాల సేవలను ప్రజలకు అందించే విధానంపై అవగాహన కల్పించారు. గ్రామసభలో అత్యంత ముఖ్యాంశంగా గ్రామపంచాయతీ ఆదాయం-వ్యయాల వివరాలను ప్రజలకు పారదర్శకంగా వెల్లడించారు. గ్రామపంచాయతీ సెక్రటరీ గత కాలంలో వచ్చిన ఆదాయం, ఖర్చు చేసిన నిధులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్ ప్రణాళికలను సవివరంగా వివరించారు. ప్రజలు తమ సందేహాలను వ్యక్తం చేసి సమాధానాలు పొందడం ద్వారా గ్రామంలో పారదర్శక పాలనకు నాంది పలికింది.
గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని సర్పంచ్ పేర్కొంటూ ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకొని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ, సిబ్బంది, గ్రామ పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, రైతులు, కార్మికులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామసభలో తీసుకున్న నిర్ణయాలు త్వరితగతిన అమలై రాఘవపూర్ గ్రామం ఆదర్శ గ్రామంగా ఎదగాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మీనాక్షి అంగన్వాడి సూపర్వైజర్ పద్మజ ఉపసర్పంచ్ నరేష్ అంగన్వాడీ టీచర్ పద్మ ఉపాధ్యాయుడు శ్రీనివాస రావు ఆశ కార్యకర్త తిరేశ్వరి ఆయా స్వరూప కార్యదర్శి మాధవి లత జిపిఓ రవి వార్డు సభ్యులు వసంత సుజాత గ్రామ సంఘం అధ్యక్షురాలు లక్ష్మి తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన






మోర్తాడ్ మార్చ్ 25(ప్రజా జ్యోతి)
మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ తెలంగాణ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ నిర్వహించిన ఎయిడ్స్ అవగాహన తెలంగాణ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కె అపర్ణ బుధవారం ఎయిడ్స్ పై అవగాహన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ చైర్మన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి పెద్దన్న అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్ నిరోధక భారతం నిర్మించడంలో మనమందరం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు అవగాహన పెంచుకొని తోటి వారికి సహాయపడాలని కోరారు. ప్రొఫెసర్ కె అపర్ణ మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని రాకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. అయితే హెచ్ఐవి పాజిటివ్ ఉన్న వారి పట్ల మనము మంచి దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఏ రూపంలో ఉన్న మనకు రావచ్చునని అన్నారు. మోర్తాడు డిగ్రీ కళాశాల పరిధిలో ఐదు కళాశాలల్లో నిర్వహించిన ఎస్సే రైటింగ్ పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్స్ లో విజేతలైన వారికి సర్టిఫికెట్లు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మద్రిపల్లి భూపతి ఐ కేస్ కో ఆర్డినేటర్ డాక్టర్ యు దశరథ్ సీనియర్ అద్యాపకులు ఎన్ రాజయ్య డాక్టర్ టి రవీందర్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

కామారెడ్డి ప్రతినిధి మార్చి 25. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి మున్సిపల్ పరిధిలో 13 వ వార్డ్ లోని టేక్రియల్ లో చనిపోయిన పెంకుల బాబు అనే వ్యక్తి కుటుంబానికి శ్రీమాత సేవ చారిటబుల్ సంస్థ నుండి సభ్యులు సాయిరాం, నారాయణరావు, గంగాధర్, చక్రధర్ రావు, 13 వ వార్డ్ కౌన్సిలర్ చిట్టీబాబు, గోపాల్ రావు,రాజు నరసింహులు, టీచర్ రాజు, సభ్యులు కొందరు వెళ్లి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి 6300/- రూపాయలు 50 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది. వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇచ్చి భవిష్యత్తు లో కూడా అండగా ఉంటాము అని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఘ గ్రామ పెద్దలు శ్రీమాత సేవ చారిటబుల్ సంస్థ వ్యవస్థాపకులు శ్రీకాంత్ దత్త కి ఘ వారి టీం బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.



## పశువులకు తప్పనిస టీకాలు వేయించాలి



**మోర్తాడ్ మార్చ్ 25(ప్రజా జ్యోతి)**
పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు టీకాలను పాడి రైతులు తప్పనిసగా వేయించాలని మండల పశు వైద్యాధికారి ఉన్నారు. బుధవారం మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలో గల 55 పశు వులకు 12 గోవులకు 43 గేదెలకు ఉచిత గాలికుంటూ నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆకుల రాజేశ్వర్ వీడీసీ సభ్యులు నారాయణ గౌడ్ పాడి రైతులు దాసరి రవి అనుపల అజయ్ కిషన్ లింబాద్రి సవీన్ పశు సిబ్బంది ప్రభాకర్ పాల్గొన్నారు.

## గురుకుల సీట్లలో శ్రీ పవన్ స్కూల్ ప్రభంజనం




**మెండోరా:మార్చి/ 25 (ప్రజా జ్యోతి):**
మెండోరా మండలం బుస్సాపూర్ గ్రామంలోని శ్రీ పవన్ స్కూల్ విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తూ ప్రభంజనం సృష్టించారు. ఇటీవల విడుదలైన గురుకుల సీట్ల ఫలితాల్లో ఈ విద్యాసంస్థకు 22 మంది విద్యార్థులకు గాను 21 సీట్లు వచ్చినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దయానంద్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం, క్రమశిక్షణతో కూడిన బోధన, ప్రత్యేక శిక్షణ తరగతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. విద్యార్థులు పట్టుదలతో శ్రమించి, ఉపాధ్యాయుల సూచనలను అనుసరించడం ద్వారా మంచి ఫలితాలు సాధించారని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాల నిర్వహణను అభినందిస్తూ, తమ పిల్లల భవిష్యత్తుకు శ్రీ పవన్ స్కూల్ బలమైన పునాది వేస్తోందని అన్నారు.

## జిపి స్థలాన్ని సర్వే చేయించిన ఎమ్మార్వో

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మార్చ్. 25**
ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా జిపి బిల్డింగ్ స్థలాన్ని సర్వే చేయించిన ఎమ్మార్వో బాలయ్య ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించారు ఈ కార్యక్రమం లో ఆర్ ఐ కిషన్ సర్వే రంజిత్ పాల్గొన్నారు. తిరుమల్ పల్లి శివారులో ఉన్న సర్వే నంబర్.744. గల భూమిని పరిశీలించి సర్వే చేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ సమక్షంలో గ్రామ పంచాయతీకి సంబంధిత స్థలాన్ని సర్వే చేయించి రికార్డులు సరిచూసి భవిష్యత్తులో అభివృద్ధి కార్యక్రమాల అనుకూలంగా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. గ్రామ అభివృద్ధి ప్రభుత్వం భూములు పరిరక్షణ సరైన వినియోగం కోసం ఇలాంటి పరిశీలనను కొనసాగుతాయని ఎమ్మార్వో బాలయ్య అన్నారు స్థానిక ప్రజలు ఈ చర్యలను స్వాగతిస్తూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ నరేందర్ యుగేందర్. సర్వే రంజిత్ ఆర్ఐ కిషన్ వాడు మెంబర్లు పాల్గొన్నారు



# సంక్షేమం-అభివృద్ధికి సమన్వయమే కాంగ్రెస్ లక్ష్యం

## ఎమ్మెల్యే భూపతి రెడ్డి

### విద్య, వైద్యం, వ్యవసాయానికి పెద్దపీట -- బడ్జెట్‌పై ప్రశంసలు

**నిజామాబాద్ రూరల్ : మార్చి, 25 (ప్రజా జ్యోతి)**

ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించడమే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి తెలిపారు. బుధవారం డిచ్‌పల్లి మండలం సుద్దులం గ్రామంలో పర్యటించిన ఆయన 2026–27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌పై విలేకరులతో మాట్లాడారు.

ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రూ.3,24,234 కోట్ల బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేసినట్లు తెలిపారు. ధర్పల్లి మండల కేంద్రంలో త్వరలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు చేస్తున్న "ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం" ద్వారా 1 కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం గొప్ప నిర్ణయమని కొనియాడారు. అనుకోని ప్రమాదాల్లో కుటుంబాలకు ఇది భరోసాగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించడం మరో విశేషమని, దీనిని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు స్వాగతిస్తున్నారని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టడం ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. అసెంబ్లీలో



బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ప్రవర్తనను ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. అధికారం కోల్పోయిన బాధతో, భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్న భయంతో బీఆర్ఎస్ నేతలు అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ముందుకు సాగుతుంటే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. అభివృద్ధిని ప్రోత్సహించాల్సింది పోయి అడ్డుకోవడం దుర్మార్గమని అన్నారు.

మళ్లీ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డిచ్‌పల్లి మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, నాయకులు పోలసాని శ్రీనివాస్, వాసుబాబు, రాంచందర్ గౌడ్, శ్యామ్‌సన్, ధర్మగౌడ్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి ఏర్పాట్లను పరిశీలించిన సీఐ జాన్ రెడ్డి



**మెండోరా: మార్చి /25 (ప్రజా జ్యోతి ):**

మెండోరా మండలం పోచంపాడు గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించనున్న శ్రీరామనవమి వేడుకల ఏర్పాట్లను ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక మెండోరా ఎస్సై సుహాసిని తో కలిసి ఆలయాన్ని సందర్శించిన సీఐ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు రమేశ్ మరియు ఈవో వేణు వద్ద ఏర్పాట్లపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తులు ప్రశాంత వాతావరణంలో వేడుకలను జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని సూచించారు. అలాగే గ్రామస్థులు, ఉత్సవ నిర్వాహకులు పరస్పర సహకారంతో పండుగను విజయవంతం చేయాలని సీఐ జాన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం.

**రెంజల్, మార్చ్ 25(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండలం లోని కందకుర్తి గ్రామం రైతు వేదిక సమీపంలో ప్రభుత్వ ముఖ్య సలహాదారులు,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం తెలంగాణ రాష్ట్ర మార్కెట్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటుచేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం నిమిత్తం దళారును ఆశ్రయించి మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర 5,875/- లకు శనగలు కొనుగోలు కేంద్రాలలో విక్రయించి రైతులు అధిక లాభాలు పొందాలని సూచించారు. కందకుర్తి, పేపర్ మిల్,నీలా, బోర్గం గ్రామాలలకు అందుబాటులో ఉండే విధంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటుచేసిన శనిగల కొనుగోలు కేంద్రాలను విక్రయించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రవణ్ కుమార్, నీలా గ్రామ సర్పంచ్ క్యాతం యోగేష్, పేపర్ మిల్ గ్రామ సర్పంచ్ జుబేరోద్దీన్, మాజీ వైస్ ఎంపీపీ గంగా కృష్ణ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షులు మిర్జా ఇమామ్ బేగ్, కందకుర్తి గ్రామ ఉపసర్పంచ్ నాగేష్, కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఎమ్ ఎల్ రాజు, వినోద్, సీఈఓ రాందాస్, ఏఈఓ గోపాలకృష్ణ , రైతులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# రాయితీపై ఎండు గడ్డి బేలర్ యంత్రం ప్రారంభం

### రైతులకు ఆధునిక యంత్రాల వినియోగం అవసరం: ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ రూరల్ : మార్చి, 25 (ప్రజా జ్యోతి)**

డిచ్‌పల్లి మండలం కొరట్‌పల్లి గ్రామానికి చెందిన రైతు పార్వతి గంగాధర్ ప్రభుత్వం అందించిన రాయితీపై కొనుగోలు చేసిన ఎండు గడ్డి చుట్టే యంత్రం (బేలర్)ను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ప్రారంభించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైతు చేత కొనుగోలు చేసిన ఈ యంత్రాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం రైతు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు మిఠాయిలు అందజేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యంత్రం పనితీరును గురించి రైతును అడిగి తెలుసుకున్నారు. సుమారు రూ.3 లక్షల 40 వేల విలువ గల ఈ యంత్రం 40 శాతం రాయితీతో రూ.1 లక్ష 80 వేలకే లభించడం పట్ల రైతు పార్వతి గంగాధర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ యంత్రాలను వినియోగించడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు దిగుబడులను పెంచుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి జహూర్, మోహన్, శంకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ వర్ధంతి జరిపిన గన్నారం గ్రామ పాలకవర్గం

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మార్చ్. 25**

ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామంలో పంచాయతీ సెక్రటరీగా సేవలందించిన యోగి వెంకటేశ్వర్లుకు గ్రామస్తులు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన తొలి వర్ధంతి సందర్భంగా గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. యోగి వెంకటేశ్వర్లు గ్రామాభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకుంటూ పలువురు మాట్లాడారు. ఆయన నిజాయితీ, కర్తవ్యనిష్ఠ, ప్రజల పట్ల ఉన్న అనురాగం ఇప్పటికీ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఒక సంవత్సరం గడిచినా ఆయన మన మధ్యనే ఉన్నట్టుగా భావిస్తున్నామని గ్రామస్తులు భావోద్వేగంతో పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో ఆయన చూపిన మార్గాన్ని కొనసాగించడం ద్వారా నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.




# శ్రీరామ నవమి వేడుకలకు ఎమ్మెల్యే భూపతి రెడ్డికి ఆహ్వానం

**నిజామాబాద్ రూరల్ : మార్చి, 25 (ప్రజా జ్యోతి)**

డిచ్‌పల్లి ఖిల్లా రఘునాథ ఆలయంలో ఈ నెల 27న నిర్వహించనున్న శ్రీరామ నవమి వేడుకలకు హాజరుకావాలని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ను ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ సీతారాముల కల్యాణంతో పాటు వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆలయ వేడుకలకు తప్పక హాజరవుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు సమాచారం. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జంగం శాంతయ్య, మాజీ సర్పంచ్ సుదర్శన్, డిచ్‌పల్లి మండల పార్టీ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు వాసుబాబు, గ్రామస్తులు సుదర్శన్ తదితరులు ఉన్నారు.



# మొరం రోడ్డుకు భూమి పూజ

**రెంజల్, మార్చ్ 25(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా వచ్చిన నిధులతో గ్రామంలో గల పంట పొలాలకు అలాగే స్మశాన వాటికకు మొరం రోడ్డులకు సర్పంచ్ యోగేష్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ యోగేష్ మాట్లాడుతూ గ్రామంలో ఎన్ ఆర్ ఇ జీఎస్ ద్వారా వచ్చినటువంటి నిధులతో గ్రామంలోని పంట పొలాలకు వెళ్లే దారి, అలాగే స్మశాన వాటికకు వెళ్లే దారులకు మొరం రోడ్డులను వేయించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిలు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ యూనివర్సిటీలో సైబర్ హైజీన్‌పై అవగాహన వర్క్‌షాప్

### డిజిటల్ వినియోగంలో అప్రమత్తతే రక్షణ: నిపుణుల సూచనలు

**నిజామాబాద్ రూరల్: మార్చి, 25 (ప్రజా జ్యోతి)**

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ( పి ఐ బి ), హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ విశ్వవిద్యాలయం లో సైబర్ హైజీన్ ప్రాక్టీసెస్‌పై అవగాహన వర్క్‌షాప్ నిర్వహించారు. విద్యార్థులు, మీడియా ప్రతినిధుల్లో సురక్షిత డిజిటల్ వినియోగంపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమ లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి మాట్లాడుతూ, సైబర్ నేరాల పెరుగుదలను ఎదుర్కోవడంలో యువత, విద్యార్థులతో పాటు విద్యాసంస్థల పాత్ర కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల డిజిటల్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో విశ్వవిద్యాలయాలు సైబర్ నేరాల నివారణలో ప్రధాన కేంద్రాలుగా మారుతున్నాయని అన్నారు. సైబర్ హైజీన్ అంటే కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు, నెట్‌వర్క్‌లను బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో ఉపయోగించడం అని వివరించారు. సాంకేతిక అభివృద్ధి ఎంతగానో సహకరిస్తున్నప్పటికీ, జాగ్రత్తలు పాటించకపోతే ప్రమాదాలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

పీఐబీ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ డా. మానస్ కృష్ణకాంత్ మాట్లాడుతూ, విద్యార్థులు, మీడియాను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన తొలి హైబ్రిడ్ కార్యక్రమమిదని తెలిపారు. ఈ విధానం ద్వారా సైబర్ అవగాహన మరింత విస్తృత స్థాయిలో ప్రజలకు చేరుతుందని చెప్పారు. విద్యార్థులను "సైబర్ అవేర్ అంబాసిడర్లుగా" తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని వివరించారు.

నిజామాబాద్ సైబర్ క్రైమ్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వై. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేశవ్యాప్తంగా సైబర్ మోసాల ద్వారా ప్రతి ఏడాది సుమారు రూ.60,000 కోట్లకు పైగా మోసాలు నమోదవుతున్నాయని తెలిపారు. తెలంగాణలో గత సంవత్సరం సుమారు రూ.1,600 కోట్లు, నిజామాబాద్ జిల్లాలో 2024లో రూ.16 లక్షలు, 2025లో రూ.19 లక్షల మేర మోసాలు జరిగినట్లు వెల్లడించారు.






బాగా చదువుకున్న వారు కూడా సైబర్ మోసాలకు గురవుతున్నారని పేర్కొంటూ, బ్యాంకు ఖాతా వివరాలను ఇతరులకు ఇవ్వకూడదని, అనుమానాస్పద లావాదేవీలకు దూరంగా ఉండాలని సూచించారు. విదేశీ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న "సైబర్ స్లేవరీ" ఘటనలపై ప్రత్యేకంగా హెచ్చరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించడానికి ముందుకు రావాలని, సమష్టి అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాంబాబు (డైరెక్టర్ ఠ ప్రిన్సిపాల్, యూసీఏఎస్), డా. ఎన్. స్వామి (అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇంగ్లీష్ విభాగం), జి. కోటేశ్వరరావు (అసిస్టెంట్ డైరెక్టర్), శివచరణ్ రెడ్డి (ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్) తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో సురక్షిత డిజిటల్ సమాజ నిర్మాణానికి అవగాహన కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# పెన్షనర్స్ హక్కుల కోసం ఆర్మూర్‌లో ర్యాలీ

### నల్ల బ్యాడ్జీలతో నిరసన -- సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం

**నిజామాబాద్ రూరల్: మార్చి, 25 (ప్రజా జ్యోతి)**

ఆర్మూర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ తమ హక్కుల సాధన కోసం బుధవారం ర్యాలీ నిర్వహించారు. పెన్షనర్స్ సంఘ భవనం నుండి ర్యాలీగా బయలుదేరి సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని, కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో సూపరింటెండెంట్ పింజ. విక్రమ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2026 జనవరి 1కు ముందు, తర్వాత పదవీ విరమణ పొందిన వారిని వర్గీకరించడం ద్వారా 7వ వేతన సవరణ సంఘం ప్రయోజనాలను పరిమితం చేయాలనే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఒకే విధమైన సేవలు చేసిన ఉద్యోగుల మధ్య భేదభావాన్ని సృష్టించడం సరికాదని పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మార్చి 25ను నల్ల బ్యాడ్జీలు ధరించి "బ్లాక్ డే"గా పాటించినట్లు తెలిపారు. పెన్షనర్స్ వయసు పెరుగుతున్న కొద్దీ ఆరోగ్య సమస్యలు, వైద్య ఖర్చులు అధికమవుతాయని, ఆ సమయంలో పింఛన్‌పైనే ఆధారపడి జీవించాల్సి వస్తుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన వాలిడిటీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు



శ్రీనివాస్ రెడ్డి, ఆర్మూర్ విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, కోశాధికారి నవజీవన్, గౌరవ అధ్యక్షులు రాంరెడ్డి, జిల్లా కార్యదర్శి కరుణ సాగర్ రెడ్డి, రాఘవేందర్, స్టేట్ కౌన్సిలర్ పుష్పకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

అలాగే పెన్షనర్స్ యు. సాయన్న, మోహన్ రావు, నర్సిములు, నర్సయ్య, గంగాధర్, కోటేశ్వర్, సుధాకర్, ముత్తెన్న, ఎంసి ఓబన్న, జింధం నరహరి, బ్రహ్మయ్య, రమేష్, సుదర్శన్, రామ్మూర్తి, సత్తయ్య, మల్కన్న, సదానంద్, దివాకర శర్మ, లింబాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవల్ అధికారులకు సమగ్ర శిక్షణ

### ఓటర్ జాబితాలో అర్హులందరి పేర్లు నమోదు చేయాలి: తహసిల్దార్



**నిజామాబాద్ రూరల్ : మార్చి, 25 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎస్ఐఆర్ బూత్ లెవల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం విస్తృతంగా సాగింది. ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర పోషించే బూత్ లెవల్ అధికారులకు సమగ్ర అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆర్. రవీందర్ రావు పాల్గొని అధికారులకు మార్గదర్శకాలు అందించారు. ఆయన మాట్లాడుతూ 2002 సంవత్సరం నుండి ఇప్పటివరకు ఓటర్ జాబితాలో నమోదు కాకుండా మిగిలిన అర్హుల పేర్లను గుర్తించి క్రమపద్ధతిలో నమోదు చేయాలని సూచించారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడం ప్రజాస్వామ్య బలోపేతానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.

ఓటర్ నమోదు ప్రక్రియలో అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎలాంటి తప్పిదాలు, నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రతి వివరాన్ని పరిశీలించాలని ఆదేశించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, సవరణలు సమయానికి పూర్తి చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో ప్రజలతో సమన్వయం పెంచుకొని పారదర్శకంగా పని చేయాలని తెలిపారు.

అనంతరం ట్రైనర్ సురేష్ మాట్లాడుతూ బూత్ లెవల్ అధికారులు ఎన్నికల వ్యవస్థకు పునాది లాంటివారని పేర్కొన్నారు. ఓటర్ నమోదు, డేటా సరిచూడటం, అర్హుల గుర్తింపు వంటి అంశాలలో ఖచ్చితత్వం ఎంతో అవసరమని వివరించారు. ప్రతి దశలో నిబంధనలు పాటించడం ద్వారా తప్పిదాలను నివారించవచ్చని తెలిపారు.

ఈ సందర్భంగా ట్రైనర్ నరేష్ కూడా శిక్షణ అంశాలను వివరించి, ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జీపీవోలు, బూత్ లెవల్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిక్షణను పొందారు.



# కొండాపూర్‌లో సీసీ రోడ్ల ప్రారంభం

### గ్రామాభివృద్ధికి నిధుల మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**నిజామాబాద్ రూరల్ : మార్చి, 25 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లను గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఎస్సీ ఫండ్స్ నుంచి రూ.20 లక్షలు మంజూరు చేయించడంతో ఈ పనులు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సహకరించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు సీసీ రోడ్లు ఉపయోగపడతాయని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న, ఆకుల జగన్, చంద్ర గౌడ్, ఫారూఖ్, సల్మాన్, ఇసాక్, మిద్దెల నరేష్, రవీందర్ గౌడ్, బాలగంగారం తదితరులు పాల్గొన్నారు.

